# నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

**బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్**


కేసారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్

మోమిన్‌పేట, నవంబర్ 18 : కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మండల పరిధిలో సైయ్యదాలీపూర్, ఇజ్రాచిట్టెంపల్లి, కేసారం, ఎన్కెపల్లి గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేని ఆరు గ్యారెంటీలను మ్యానిఫెస్టోలో చేర్చిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా, సన్న బియ్యం, ఆసరా పెన్షన్ పెంపు రైతుబంధు కింద రూ. 16,000, కేసీఆర్ ఆరోగ్య రక్షతో రూ.15 లక్షలు, సౌభాగ్యలక్ష్మితో అర్హులైన మహిళలకు రూ. 3000,రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి**

ధారూరు, నవంబర్ 18 : మండల పరిధిలోని మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, మోమిన్‌కలాన్, కుక్కింద, రుద్రారం, చింతకుంట, ధారూరు, ధారూరు స్టేషన్ తదితర గ్రామాల్లో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోమిన్‌కలాన్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాజపూర్ సర్పంచ్ లక్ష్మయ్య, నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాజుగుప్తా, మాణిక్‌ప్రభు, మాణిక్యం,నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవి, ఆగమయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**ప్రజా ఆశీర్వాద యాత్రలో బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్‌రెడ్డి**


కొత్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థికి సంతోషంగా మద్దతు తెలుపుతున్న మహిళలు

బషీరాబాద్, నవంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని కతమైపోతాయని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం మండల పరిధిలోని కోత్లాపూర్, దామర్‌చేడ్, నంధ్యానాయక్ తండా, జమ్లానాయక్‌తండా, బషీరాబాద్, కొర్విచేడ్, మాసన్‌పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ పథకాలు సజావుగా సాగాలంటే, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అధికారంలో ఉండాలన్నారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కంరెంటు, ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా ఉండదని స్పష్టం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. తాండూరు అభివృద్ధికి రూ. 1670కోట్లు తెచ్చి అభివృద్ధి చేసినట్లు వివరించారు. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి, నాయకులు భాస్కర్, నవల్గా శంకర్‌రెడ్డి, సికిందర్‌ఖాన్, గంగ్వార్ రంగారెడ్డి, అశోక్‌గౌతం, ఎంపీటీసీ శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాండురంగారెడ్డి, హరిసుదన్‌రెడ్డి, శంకర్ నాయక్, నర్సిరెడ్డి, వీరారెడ్డి ఉన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తిచేయాలి

పెద్దేముల్, నవంబర్ 18 : మండల పరిధిలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను బూత్ లెవల్ ఆఫీసర్లు పూర్తి చేయాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆత్కూర్, ఇందూరు, తట్టేపల్లి గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పరిశీలించి, పలువురు ఓటర్లకు అధికారులతో కలిసి ఓటర్ స్లిప్‌లను అందజేశారు. ఆయన వెంట ఆత్కూర్ పంచాయతీ కార్యదర్శి అర్చన, జూనియర్ అసిస్టెంట్ శ్రీను ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

**బంట్వారంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సతీమణి సబిత**



మర్పల్లి, నవంబర్ 19 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను గెలిపించుకుని వికారాబాద్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబితాఆనంద్ అన్నారు. శనివారం బంట్వారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములుయాదవ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఖాజాపాషా, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, సర్పంచ్ నర్సింహులు, ఉప సర్పంచ్ ఖలీం, మండల నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను గెలిపించండి

**ప్రచారంలో రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని**


ప్రచారంలో మాట్లాడుతున్న ప్రమోదిని

తాండూరు, నవంబర్ 18: నా కొడుకుని గెలిపించండి... నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తాడని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని కోరారు. శనివారం తాండూరు పట్టణంతో పాటు యాలాల మండలంలో ఇంటింటి ప్రచారం చేశారు. మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్, తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు.

## జోరుగా ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి ప్రచారం



నవాబుపేట, నవంబర్ 18 : ఎన్నికల ప్రచారంలో భాగంగా యెల్లకొండ, గంగ్యాడ గ్రామాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, జడ్పీటీసీ జయమ్మ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకూ వెళ్లి ఓట్లను అడిగారు. యెల్లకొండ గ్రామంలో జరిగిన ఇంటింటికీ ప్రచారంలో తిరుగుతూ గ్రామంలో జరిగిన సీసీ రోడ్డు పనులు, అండర్‌డ్రైనేజీ పనులను వివరించారు. గంగ్యాడలో జరిగిన ప్రచారంలో ఎంపీపీ భవాని మాట్లాడారు. కార్యక్రమంలో యెల్లకొండ దేవస్థానం చైర్మన్ పట్లోళ్ల భరత్‌రెడ్డి, సర్పంచులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, నేతలు ఆనంద్‌రెడ్డి, ప్రభాకర్, రవికాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశం, వార్డుమెంబర్లు విజయ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలు తల్లారి కృష్ణ, ఖదీర్, ప్రకాశం ఉన్నారు.

## తాండూరును అభివృద్ధి చేసే నాయకుడికే ఓటు వేయాలి

పెద్దేముల్, నవంబర్ 18 : మండల పరిధిలోని బండపల్లి, రేగొండి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డీవై నర్సింహులు, రేగొండి సర్పంచ్ హైదర్ వేర్వేరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ తాండూరు అభివృద్ధికి పాటుపడే నాయకుడు రోహిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ విద్యార్థులకు తరగతులు ప్రారంభం

వికారాబాద్, నవంబర్ 18 : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ విద్యార్థులకు వికారాబాద్ శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో తరగతులు ప్రారంభం అయ్యాయని, విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ జె.మందారిక, సమన్వయకర్త మల్లారెడ్డి శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. తరగతులు ప్రతి ఆదివారం ఉదయం 9.00 నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9985635653 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ గెలుపు

వికారాబాద్, నవంబర్ 18 : బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలతోనే బీఆర్ఎస్ గెలుస్తుందని బీఆర్ఎస్ వికారాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పావని అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లిలో కౌన్సిలర్ ప్రవళిక ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి, పీరంపల్లి, కామరెడ్డిగూడ, కొటాలగూడ తదితర గ్రామాల్లో ఎంపీపీ చంద్రకళ, ఎంపీటీసీ గౌసొద్దీన్‌లు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ముద్ద దీప, మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, సురేష్, రవిశంకర్, కమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

మర్పల్లి, నవంబర్ 19 : మర్పల్లి మండల పరిధిలోని కుడుగుంట తండాకు చెందిన 25 మంది కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. శివరామ్‌నాయక్, శంకర్‌నాయక్, పాండునాయక్, జైపాల్, లక్ష్మణ్‌నాయక్, ప్రభు, కిషన్‌నాయక్‌తో పాటు మరో 20 మంది కాంగ్రెస్ నాయకులకు సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య బీఆర్ఎస్ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనతోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందటంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఖాజాపాషా, అంజయ్య, వెంకట్‌రెడ్డి, అలీమ్, అజ్మోద్దీన్ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

**విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు**

పెద్దేముల్, నవంబర్ 18 : తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి గ్రామాల్లో ఎవరు సర్పంచ్ ఉన్నారో? ఎవరు ఉపసర్పంచ్ ఉన్నారో? కొంచెం ప్రొటోకాల్ పాటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని రేగొండి సర్పంచ్ హైదర్ హెచ్చరించారు. శనివారం రేగొండిలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మనోహర్‌రెడ్డి మాటలను ఖండించారు. ఈ సందర్భంగా రేగొండి సర్పంచ్ హైదర్ మాట్లాడుతూ రేగొండిలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి రేగొండి ఉపసర్పంచ్ శివకుమార్ అని ప్రస్తావించడం సమంజసం కాదని ప్రస్తుతం గ్రామానికి ఉపసర్పంచ్ డి.లలిత ఉన్నారని, మాజీలను పట్టుకొని ప్రస్తుత ఉపసర్పంచ్ అని ప్రస్తావించడం సరికాదన్నారు. గ్రామాల్లో ఎవరు సర్పంచ్,ఎవరు ఉపసర్పంచ్ ఉన్నారో తెలియని మీరు రేపు ప్రజలకు ఏమి మంచి చేస్తారని ఎద్దేవా చేశారు. రేగొండి గ్రామాన్ని రోహిత్‌రెడ్డి రూ. కోటి 50 లక్షల నిధులతో అభివృద్ధి చేశారని, రూ.19 లక్షల స్పెషల్ ఫండ్‌ని కూడా ఇచ్చారన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా గ్రామాల్లోకి వచ్చి ప్రచారం నిర్వహిస్తూ అనవసరంగా పదవుల్లో ఉన్నవారిని కించపరిస్తే బాగుండదని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ డి.లలిత, మాజీ సర్పంచ్ విజయ, నాయకులు సంజయ్యగౌడ్, వార్డు సభ్యులు అంజి, అమృత, జగ్గమ్మ, నాయకులు చంద్రయ్య, డి.చంద్రయ్య, పద్మమ్మ, మల్లేష్, మల్లేశ్‌గౌడ్, అంజిలయ్య, ఖాజాపాషా, నగేశ్, సాయిలు, మహేశ్, డి.వెంకటయ్య పాల్గొన్నారు.

